క్లుప్తంగా

నేటి మండల సమావేశం వాయిదా

కారంచేడు: మంగళవారం మధ్యాహ్నం నుంచి జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన జరగాల్సిన సమావేశం కొన్ని కారణాల వలన వాయిదా వేశామని, మరలా ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని, అధికారులు, ప్రజాప్రతినిధులు గమనించి సహకరించాలని విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

సెయింట్ ఆన్స్‌కు ఎన్‌పీటీఈఎల్ గుర్తింపు



సర్టిఫికెట్‌తో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి స్వయం ఎన్‌పీటీఈఎల్ వారిచే సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ గుర్తింపు పొందినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సోమవారం తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ రిసోర్స్ అండ్ డెవలప్‌మెంట్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీచే ఆన్‌లైన్ కోర్సులు నిర్వహిస్తుందని చెప్పారు. ఇందులో ఇంజినీరింగ్ విద్యార్థులు రిజిస్టరై ఆధునిక టెక్నాలజీ సంబధించిన కోర్సులను అభ్యసించవచ్చని తెలిపారు. 2022లో అత్యధిక విద్యార్థులు ఉత్తీర్ణులైనందుకు కళాశాలకు సర్టిఫికెట్ బహూకరించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు.

వైభవంగా వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

కారంచేడు: భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి మండల కేంద్రం కారంచేడు పెద బజారు శివాలయ ప్రాంగణంలో కొలువైన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంచేటి వీరాంజనేయశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో అశేషంగా భక్తులు వచ్చారు. స్వామి వారి ఆశీస్సులతో పాటు, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవికుమార్

చీరాల: మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ మహిళా సాధికారత సాధించినప్పుడే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని చీరాల ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ పి.రవికుమార్ అన్నారు. ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మహీంద్రా ప్రైడ్ నాంది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చీరాల ఇంజినీరింగ్ కాలేజీలో మహిళలకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంత కష్టమైన ఆర్మీ నుంచి అంతరిక్షం వరకు అన్ని చోట్ల తమదైన ముద్రతో దూసుకుపోతున్నారన్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. బాలికలకు ఉద్యోగ శిక్షణ ఇవ్వడానికి మహీంద్రా ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమం ఆరు రోజులు పాటు ఉంటుందని ప్రోగ్రాం ట్రైనర్ పి.అన్వేషణ్ అన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బాజీ సాహిద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పౌరుల హక్కులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డీటీ కోదండరాం

చినగంజాం: పౌరులు రాజ్యాంగం కల్పించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డీటీ గర్నెపూడి కోదండరాం అన్నారు. సోమవారం సివిల్ రైట్స్ డేని పురస్కరించుకొని మండలంలోని రాజుబంగారుపాలెం ఎస్టీ కాలనీలో అవగాహన కల్పించారు. పౌరుడ హక్కులు వాటి వలన ప్రయోజనాలు, వాటిని వినియోగించుకొనే విధానం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయానంద్, వీఆర్వో నాగేశ్వరరావు, మోహనరావు, శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, ఎస్టీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



అద్దంకి: గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కృష్ణచైతన్య



చీరాల: పాఠశాలలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



చినగంజాం: గాంధీజీకి నివాళులర్పిస్తున్న బ్రహ్మానందరెడ్డి, తదితరులు

గాంధీ మార్గంలో ముందుకు సాగాలి

- ఘనంగా గాంధీజీ వర్ధంతి
- నివాళులర్పించిన నాయకులు, ప్రజా సంఘాలు

బల్లికురవ/అద్దంకి: గాంధీ మార్గంలో యువత ముందుకు సాగాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఆయన సోమవారం గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి గాంధీ మహాత్ముడు చేసిన అహింస పోరాటం చాలా గొప్పదన్నారు. ఆయనతో పాటు ఎందరో నాయకులు స్వాతంత్ర్యం కోసం పోరాడి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

– జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు నేటి యువత కృషి చెయ్యాలని ఏఎంసీ సంతమాగులూరు వైస్‌చైర్మన్, బల్లికురవ మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చింతల పేరయ్య కోరారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ ఈవోఆర్డీ జీ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ పీ. సీతారత్నం ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రోటరీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

అద్దంకి: పట్టణంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. దీనిలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్‌శింగరకొండ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, వాసవి వనతా క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. డిస్ట్రిక్ట్ కేబినెట్ ట్రెజరర్ బీవీ అనంత సుజాత, సెక్రటరీ గ్రంథి నాగరాజకుమారి ఒక్కొక్కరి చొప్పన నెల వారి పింఛన్‌ను అందజేశారు. వాసవి క్లబ్ తరుపున డిస్ట్రిక్ ఇన్‌చార్జి గోసేవ చిన్ని మురళీకృష్ణ మరొకరికి నెలవారీ పింఛన్‌ను ప్రకటించారు. వెంకాయమ్మ, చలువాది ఆంజనేయులుకు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ శిరీష, సెక్రటరీ వీ విజయలక్ష్మి, ట్రెజరర్ ఆదిలక్ష్మి, వాసవి క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

మండల ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎ.ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, వార్డు ఇన్‌చార్జి ఊడత్తు సూరేశ్, కౌన్సిలర్లు బాలు, క్లబ్ ప్రెసిడెంట్ ఆత్మకూరి ఆంజనేయులు, గుంటూరు మాధవరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు.



మార్టూరులో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు



నల్లగాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



అద్దంకి: నెలవారీ పింఛన్ అందిస్తున్న క్లబ్ నాయకులు

గాంధీజీ చిరస్మరణీయుడు..

చీరాల అర్బన్: జాతిపిత బాపూజీ వర్ధంతిని చీరాలలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీజీ వర్ధంతి పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత ఆధ్వర్యంలో పార్టీ నాయకులు చీరాలలోని తెల్లగాంధీ, నల్లగాంధీ బొమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుడివాడ వేణుగోపాల్, గుమ్మడి ప్రకాష్, మల్లెల బుల్లిబాబు, మాఘం మురళి, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలానే పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో హెచ్ఎం బీ.సాల్మన్‌రాజు అధ్యక్షతన గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, క్షీరపురి గ్రూప్ ఆఫ్ క్లబ్స్ ఆధ్వర్యంలో నల్లగాంధీ బొమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొంజేటి రఘు, ఎ.శ్రీనివాసరావు, జి.లలితకుమారి, ఇందుమతి, కె.మోహన్, టీ.పవన్ కుమార్‌లు పాల్గొన్నారు.

చినగంజాం: గాంధీ వర్ధంతి మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అక్కల రామకృష్ణారెడ్డి, అక్కల కోటిరెడ్డి, పీఆర్‌ఏఈ దాసు, తుమ్మలపెంట శ్రీనివాసరావు, కోమట్ల కోదండరామిరెడ్డి, హేమంతకుమార్ రెడ్డి, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జీవీవీ రాఘవరెడ్డి, ఉమశంకరరెడ్డి, మనోజ్, అమర్, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక వృద్ధుల ఆశ్రమంలో భారత్ నిర్మాణ్ వలంటీర్ ఈ గోవింద స్వామి గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పించారు.

పర్చూరు: పర్చూరు కొట్ల బజారులో ఆర్యవైశ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొత్తూరి వెంకటేశ్వర్లు దాడవత్తు మల్లేశ్వరరావు అనే చిరువ్యాపారస్తునికి వడ్డీ లేని రుణం రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు మామిడిపాక హరిప్రసాదరావు, దేవస్థాన ప్రెసిడెంట్ శ్రీరాం వెంకటసుబ్బారావు, కిరణ్, రంగా, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: సచివాలయంలో గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గద్దం మస్తాన్‌వలి, ఎంపీటీసీ కరిముల్లా, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఆమంచి



మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఆమంచి, నియోజకవర్గ నాయకులు

పర్చూరు: పంచాయతీరాజ్, గనులు, భూగర్భ జల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ సోమవారం తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కృష్ణమోహన్‌తో పాటు పర్చూరు ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు గర్నెపూడి రవిచంద్, భూక్యా రాజానాయక్, మార్టూరు ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, ఉప్పలపాటి అనిల్, గన్నవరం బుడే, షేక్ సులేమాన్, మైలా చిననాగేశ్వరరావు, అడపా సుధాకర్‌రెడ్డి, కాకోలు రామారావు తదితర నాయకులు ఉన్నారు.

కార్యకర్తలకు సూపర్‌వైజర్లుగా ఉద్యోగోన్నతి

బల్లికురవ: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు నలుగురికి ఉద్యోగోన్నతి లభించటంతో సోమవారం విధుల్లో చేరినట్లు సీడీపీవో డీ. సుధ సోమవారం తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రాజెక్టులో కార్యకర్తగా పనిచేస్తున్న ఎం నాగరాజకుమారి సంతమాగులూరు సెక్టార్‌కు జీ. ప్రమీల, పాతమాగులూరు సెక్టార్‌కు కొరిశపాడు ప్రాజెక్టులో పీ. సలోమి కొప్పెరపాడు సెక్టార్‌కు, ఏ విజయనిర్మల, ఏల్చూరు సెక్టార్‌కు కేటాయించినట్లు సీడీపీవో వివరించారు.

డ్వాక్రా గ్రూపుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మార్టూరు: జీవించి ఉన్న తనను మరణించినట్లుగా తప్పుడు ప్రచారం చేసి డ్వాక్రా గ్రూపు నుంచి తొలగించి బ్యాంకు రుణం దక్కకుండా చేసిన సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ డ్వాక్రా గ్రూపు సభ్యురాలు బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు ఫిర్యాదు చేసింది. బాధితురాలి వివరాల మేరకు.. ద్రోణాదుల గ్రామానికి చెందిన పల్లపు శ్రీదేవి లక్ష్మీతిరుపతమ్మ డ్వాక్రా గ్రుపులో గత కొన్నేళ్లుగా సభ్యురాలిగా కొనసాగుతోంది. ఇటీవల వీరి గ్రూపులోని 10 మంది సభ్యులకు స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఒక్కొక్కరికి రూ లక్ష చొప్పున రూ.10 లక్షలు లోను మంజూరు కాగా శ్రీదేవికి ఇవ్వాల్సిన రూ.1 లక్ష వేరే మహిళకు ఇచ్చినట్లు తెలుసుకున్న బాధితురాలు యానిమేటర్ దృష్టికి తీసుకొని వెళ్లింది. యానిమేటర్ ఫణికుమారి జరిగిన విషయం గురించి ఆరా తీయగా వీఏవో భర్త పోకూరి వెంకటరావు తమకు తెలిసిన వారికి రుణం ఇప్పించటం కోసం ఈపని చేసినట్లు తన దృష్టికి వచ్చిందని యానిమేటర్ చెప్పటం గమనార్హం. గ్రూపు ఆన్‌లైన్‌లో ఇప్పటికి తన పేరు ఉండగా తాను మరణించినట్లు అపోహలు సృష్టించి రుణం అందకుండా చేసిన సంబంధిత వ్యక్తులు సిబ్బందిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాల్సిందిగా బాధితురాలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై ఏపీఎంను వివరణ కోరగా విషయం తన వరకు రాకుండా గ్రామస్థాయిలో జరిగిందని విచారించి తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు

పర్చూరు: పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం భవనం వీరారెడ్డి రోటరీ భవన్ నందు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు, గుండె, కిడ్నీ, విషజ్వరాలు వంటి వ్యాధులకు ఉచితంగా మందులు అందజేశారు. రోగనిర్ధారణ జరిగిన వారికి ఒంగోలు కిమ్స్ నందు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఈఎస్ఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రఫి తెలిపారు. వైద్యులు రామాంజనేయులు, స్వర్ణ, సునీల్, స్వాతి, రాణిలు సుమారు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల కోసం పనిచేయాలి



సూచనలు చేస్తున్న ఉపవిద్యాశాఖాధికారి కిరణ్

మేదరమెట్ల: పాఠశాలల్లోని విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయులు పనిచేయాలని పర్చూరు ఉపవిద్యాశాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్ సూచించారు. కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం, దైవాలరావూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట హెచ్ఎంలు శ్రీనివాసరావు, భాస్కరరావు ఉన్నారు.

బాధ్యతలు గుర్తెరిగి పనిచేస్తేనే గుర్తింపు

బల్లికురవ: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, సహాయకులు బాధ్యతలు గుర్తెరిగి అంకితభావంతో పనిచెయ్యాలని ఐసీడీఎస్ సంతమాగులూరు సీడీపీవో సుధ కోరారు. సోమవారం అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేశారు. కేంద్రాల్లోని రికార్డులు అటెండెన్స్ ఎఫ్‌టీఆర్, ఎంపీఆర్, సీడీ ఈవెంట్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అనంతరం బల్లికురవ, కొప్పెరపాడు సెక్టార్లలో కార్యకర్తలతో జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ సుజాత, పీ. సలోమి పాల్గొని మాట్లాడారు.

నివేశన స్థలాలు కోసం అర్జీ



తహసీల్దార్‌కు అర్జీని అందజేస్తున్న బాధితులు

మేదరమెట్ల: స్థలాన్ని ఆక్రమించారంటూ బాధితులు తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామం తమ్మవరం రోడ్డులో తమకు నివేశన స్థలం కేటాయించారని తమ స్థలాన్ని ఆక్రమించారంటూ స్థలాన్ని తమకు కొలిచి ఇవ్వాలని కోరుతూ కొరిశపాడు తహసీల్దార్ లక్ష్మీనారాయణకు బాధితులు సోమవారం అర్జీ ఇచ్చారు. బొడ్డువానిపాలెం రెవెన్యూ గ్రామ పరిధి సర్వేనంబరు 758లో చలువాది శ్రీనివాసరావు మరొకరికి మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించారు. సర్వే చేయించి స్థలాన్ని నిర్ధారణ చేయాలని బాధితులు తహసీల్దార్‌ను కోరారు.

ఆలయ భూములు అమ్మినా .. కొన్నా.. చర్యలు



వెంచర్లను పరిశీలిస్తున్న ఇన్స్‌పెక్టర్

బల్లికురవ: దేవదాయశాఖకు సంబంధించిన భూములు అమ్మినా కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని అద్దంకి డీవిజన్ దేవదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ శైలేంద్ర కుమార్ హెచ్చరించారు. సోమవారం బల్లికురవలో సర్వే నంబర్ 50/1లో నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం నృత్య కళాకారులకు 7.52 ఎకరాలు కేటాయించి ఎఫ్ఎల్‌లో నమోదై ఉండగా ఇటీవల కాలం ఆభూమిని కొంత భాగంతో వెంచర్లు వేసి అమ్మకాలకు సిద్ధం చేయటంతో తహసీల్దార్ పీ. సీతారత్నం దేవదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు ఇన్స్‌పెక్టర్‌తో పాటు ఈవోఈవీఎల్ కుమార్ వీఆర్వో గురవయ్య, ఎఫ్ఎల్‌తో పరిశీలించారు. అమ్మకాలు కొనుగోలు చేపట్టవద్దని తహసీల్దార్‌తో పాటు మార్టూరు సబ్ రిజిస్ట్రార్, దేవదాయశాఖ ఏసీకి నివేదించనున్నట్లు ఆయన వివరించారు.

జాగ్రత్తలతో కుష్టు వ్యాధి నివారణ సాధ్యం



కోటపాడులో కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మల్లికార్జున్



గన్నవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

జే.పంగులూరు: ముందు జాగ్రత్తలు తీసుకుంటే కుష్టు వ్యాధి నివారణ సాధ్యమని డాక్టర్ మల్లికార్జునరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సోమవారం డాక్టర్ ఆధ్వర్యంలో కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి వచ్చిన వారిని వివక్షంగా చూడరాదని, అవహేళన చేయరాదన్నారు. అలాంటి వారిపై ప్రేమాభిమానాలు చూపించి, గౌరవించాలన్నారు. కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం చేయిచేయి కలపాలన్నారు. శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, చేతులు, పాదాలు నొప్పిలేకుండా పుండ్లు ఉన్న, పూర్తిగా మూసుకోలేని కళ్ల, కాళ్లు చేతుల్లో కండరాల బలహీనత లక్షణాలు ఉన్నవారు వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. కుష్టువ్యాధి నిర్ధారణ అయితే వారికి వ్యాధి తగ్గేవరకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సూపర్వైజర్ మదార్సా, ఏయన్ఎం మంగమ్మ, శ్రావణ సంధ్య, సింగారెడ్డి, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేటపాలెం: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

యద్దనపూడి/కారంచేడు: చేయిచేయి కలుపుదాం కుష్టువ్యాధిని నిర్మూలిద్దామని పీహెచ్‌సీ వైద్యాధికారి సుభాషిణి సూచించారు. యద్దనపూడి పీహెచ్‌సీ పరిధిలోని ఆయా గ్రామాల్లో జాతీయ కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణ ప్రాంతాలలోను కుష్టు వ్యాధిని నియంత్రించేలా, వాటిని తరిమికొట్టేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కారంచేడు పీహెచ్‌సీ డాక్టర్ కే జెస్సీరాణి అన్నారు. పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కారంచేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బాలిగ శివపార్వతి, కార్యదర్శి బెనహర్, హెల్త్ విజిటర్ వసంతవల్లి, పర్యవేక్షకుడు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సువర్ణజ్యోతి, ఎం వీరమ్మ, జగదీశ్వరి, మల్లేశ్వరి, జయశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేటపాలెం: కుష్టుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి ప్రభాకర్‌రావు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బాలరాజు, పీఎంవోపి పివెంకటేశ్వర్లు, శేషుబాబు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎండీఎం విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు



భోజనం చేస్తున్న ఎంఈవో గంగాధర్, సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: పిల్లల మధ్యాహ్న భోజన విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంఈవో డీ గంగాధర్ హెచ్చరించారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ మూలగాని వారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన విషయమై తల్లిదండ్రులు ఆరోపణలు రావడంతో సోమవారం గ్రామ సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఎంఈవో గంగాధర్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు కన్పించాయని పిల్లలు తల్లిదండ్రులకు తెలపడంతో వారు సర్పంచ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వారిరువురు పాఠశాలను సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుగుణ, శ్రీబాబు, గ్రామ కార్యదర్శి ఎం బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్‌పోస్టు తనిఖీ



మాట్లాడుతున్న గుంటూరు ఆర్డీడీ

అద్దంకి రూరల్: మండలంలోని సంతమాగులూరు అడ్డరోడ్డులోని చెక్‌పోస్టును గుంటూరు ఆర్డీడీ ఝాన్సీరాణి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. మిరపకాయల లోడుతో వెళ్తున్న లారీని ఆపి రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులో మిర్చి విక్రయించే ప్రతి రైతు తమ వెంట పట్టాదారు పాస్‌పుస్తకాన్ని తీసుకువెళ్లాలని చెప్పారు.

వృత్తి సేవా పురస్కారాలు అందజేత



పురస్కారాలు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

పర్చూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో వివిధ వృత్తుల్లో ప్రతిభ కలిగిన వారికి సోమవారం వృత్తి సేవా పురస్కారాలు అందజేశారు. హోమియో వైద్యురాలు బొర్రా ఉష, బ్యాంకు ఉద్యోగి బొడ్డు ఆదిలక్ష్మి, కోర్టు ఉద్యోగి డీ పుష్పలత, పశువైద్యశాల ఉద్యోగిని వీ కుసుమకుమారి, కుట్టు మిషన్ శిక్షకురాలు దగ్గుబాటి రాజ్యలక్ష్మిలకు రోటరీ పురస్కారాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో రత్నప్రభాకర్, లంకా రఘురామిరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.